# ‘ఓరియంట్’ నుంచి బిఎల్‌డీసీ ఫ్యాన్లు

**ఆంధ్రజ్యోతి, చెన్నై**

ప్రస్తుతం ఉన్న విద్యుత్ అవసరాలు, కొరత నేపథ్యంలో సుమారు 50 విద్యుత్ వినియోగం ఆదా చేసే వినూత్న టెక్నాలజీతో కొత్త బిఎల్ డీసీ రకం ఫ్యాన్లను మార్కెట్లో ప్రవేశపెడుతున్నట్లు ఓరియంట్ సంస్థ సీఈఓ రాకేష్ కన్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏటా దేశంలో 14 వేల మెగావాట్ల విద్యుత్ ఆదాచేయవచ్చునని తెలిపారు. తాము రూపొందించిన బిఎల్‌డీసీ ఫ్యాన్లలో విద్యుత్ ఆదా వివరాలు తెలియజేసే ఎల్‌సీడీ కూడా ఉంటుందన్నారు. పైగా ఈ ఫ్యాన్లు పర్యావరణ హానికరం కాదని ఆయన తెలిపారు. ఒక సర్వే ప్రకారం చెన్నై నగరంలో 3.5 మిలియన్ ఫ్యాన్లు పనిచేస్తున్నాయని, వీటిని బిఎల్ డీసీ ఫ్యాన్లుగా మార్చు కుంటే ఏటా 750 మెగా వాట్ల విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఈ ఫ్యాన్లు అన్ని ప్రముఖ ఎలక్ట్రికల్ దుకాణాల్లో అందుబాటులో ఉన్నట్లు ఆయన తన ప్రకటనలో వివరించారు.



బీఎల్‌డీసీ ఫ్యాన్లను పరిచయం చేస్తున్న నిర్వాహకులు